తూనికలు, కొలతల శాఖలో అవినీతి అధికారులు ..!

ప్రజలను మోసం చేసే వ్యాపారులే వీరి టార్గెట్

పెట్రోల్ బంకులు, గోల్డ్‌షాప్‌లు, మాల్స్‌ల నుంచి లక్షల్లో వసూలు

ఎంఆర్‌పి ట్యాంపరింగ్, లేబులింగ్, పరిమాణపు మోసాలే వీరి ఆదాయాలు

చూసీచూడనట్లుగా వ్యవహిస్తున్న ఉన్నతాధికారులు

హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లుగా తూనికల కొలతలశాఖలో పనిచేస్తున్న కొందరు అవినీతి అధికారులు షాపులను పంచేసుకుంటున్నారు. ప్రైవేట్ సిబ్బందితో అక్రమ వసూళ్లు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారు. నగరంలో చాలా ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు, మాల్స్, గోల్డ్‌షాపులు, కిరాణాదుకాణాలు ఇలాఅన్నింట్లోనూ లీగల్ మెట్రాలజీ నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్యాకింగ్ మోసాలకు పాల్పడుతున్నారు. ఎమ్మార్పీ ధరలను ట్యాంపరింగ్ చేయడం, ప్యాకింగ్ పరిమాణాలు తగ్గిపోవటం, ఎమ్మార్పీలేకుండానే అధిక ధరలకు విక్రయించడం వంటివి విచ్చలవిడిగా జరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో దీన్ని అరికట్టాల్సిన తూనికలు కొలతలశాఖలోని కొందరు అధికారులు వాటిని క్యాష్ చేసుకుంటున్నరు. మీరు నిబంధనలు పాటించడం లేదంటూ కేసులుపెట్టకుండా వారివద్దనుంటే నెలనెల మామూళ్లు వసూలు చేస్తున్నారు. ముఖ్యంగా బరువు తూచేయంత్రాల తయారీ, మరమ్మత్తు, యంత్రాలు సరిచూసి అధికారుల ఆమోదంతో ధ్రువీకరించేందుకు తూనికలు, కొలతల శాఖ అనుమతులు ఇస్తుంది. అవి పొందిన లైసెన్స్‌దారులు ఆయా వ్యాపారులు త్రాసులను ఏటా మరమ్మత్తు చేసి తనిఖీ అధికారి నుంచి వ్యాపారికి సర్టిఫికేట్ ఇవ్వాలి. ఈక్రమంలో తనిఖీ అధికారి యంత్రాన్ని పరిశీలించి అంతా సక్రమంగా ఉంటే సీలు వేస్తారు. ఈప్రక్రియ పూర్తయిన తర్వాత అధికారుల తనిఖీల సమయంలో బరువు తక్కువగా చూపి వినియోగదారులను మోసం చేస్తున్నట్లు గుర్తిస్తే వ్యాపారితోపాటు సదరు యంత్రం తనిఖీ చేసి లైసెన్స్‌దారుల, తయారీదారులపై చర్యలు తీసుకోవాలి. కానీ ఇందుకు విరుద్ధంగా వ్యాపారులపై కేసులు నమోదు చేసి లైసెన్స్‌దారులను వదిలేస్తున్నారు. అలాగే ఎలక్ట్రానిక్ కాంటాలను అధికారులు తనిఖీ చేసిన తర్వాత సీలువేసి ముద్ర వేయాల్సి ఉంది. అయితే క్షేత్రస్థాయిలో వ్యాపారులు ఉపయోగిస్తున్న యంత్రాలకు సీలులేకపోవడం గమనార్హం. కొందరు వ్యాపారులైతే నేరుగా తయారీదారుల వద్దకు వెళ్లి బరువు ఎక్కువ చూపేలా యంత్రాల సాఫ్ట్‌వేర్ మార్పు చేయాలని కోరడం గమనార్హం. ఆహారపదార్థాల సంచులపై తయారీదారుడి పేరు, గడువు, బ్యాచ్‌నవంబర్, టోల్‌ఫ్రీనెంబర్, తయారీదారుని చిరునామా,గరిష్ఠ చిల్లధర ముంద్రించాలని నిబందనలు చెబుతున్నా..ఆచరణలో అమలు కావడం లేదు.

వసూళ్ల పర్వం ఇలా ..

మరమ్మతులు, రెన్యూవల్ పేరుతో లైసెన్స్‌దారులు జిల్లాస్థాయి అధికారులు అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి ఎలక్ట్రానిక్ కాంటాలను సంవత్సరానికి ఒకసారి రెన్యూవల్ చేసుకోవాలి. మ్యానువల్ కాంటాలను రెండు సంవత్సరాలకు ఒకసారి రెన్యూవల్ చేసుకోవవాలి. రెన్యూవల్ ఫీజు ఒక గ్రాము నుంచి 20కేజీలవరకు పదిరూపాయలు మాత్రమే, 30 కేజీల నుంచి 50 కేజీల వరకు 40 రూపాయాల ఫీజు ఉంటుంది. కానీ వీరు 2నుంచి 5వేలకవరకు వసూళ్లు చేస్తున్నారు. అలాగే పెట్రోల్ బంకు యజమానుల నుంచి జిల్లా స్థాయి అధికారులకు నెలనెల మామూళ్లు ముట్టుతున్నట్లు అరోపణలు ఉన్నాయి. పెట్రోల్ బంక్‌లో ఉన్న నాజిల్‌ను సంవత్సరానికి ఒకసారి రెన్యూవల్ చేయాలి. రెన్యూవల్ ఫీజు రూ. 1720 ఉంటుంది.

కానీ అధికారులు నాలుగింతలు అధికంగా వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అలాగే ఇన్‌స్పెక్షన్ పేరుతో ఒక బంకు నుంచి 10లీటర్ల పెట్రోల్, డీజిల్‌గానీ తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాగే వేబ్రిడ్జి కాంటాల రెన్యూవల్ చార్జీ 3000లు వరకు ఉంటుంది. కానీ అధికారులు 12,000లవరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో ప్రభుత్వానికి చెల్లించేది 3వేల రూపాయలు మాత్రమే మిగతాది నేరుగా వీరి జేబుల్లోకి వెళ్ళిపోతుంది.

వీధివ్యాపారులను వదలట్లేదు ..

నగరంలోని పలు ప్రాంతల్లో తూనికలు, కొలతల అధికారులతోపాటు లైసెన్స్‌దారులు వీధి వ్యాపారులను కూడా వదలటం లేదు. తోపుడు బండిపై కూరగాయలు, పండ్లు అమ్ముకునేవారి నుంచి సైతం 500 నుంచి 1000వరకు వసూలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వీరికి బిల్లు కాగితం లాంటివి ఏమీ ఇవ్వరు. ఇన్‌స్పెక్టర్లు ఒక్కసారి బయటకు వచ్చారంటే 40 వేలనుంచి లక్ష వరకు వసూళ్లు చేయకుండా ఇంటికి వెళ్లరని వినికిడి. ఏమీలేనిపక్షంలో ఆయా కిరాణషాపుల వద్దకు వెళ్ళి దాన్ని, దీన్ని చూసి దీనికి ఎంఆర్పీ రేట్ లేదు. దీనికి ఎక్స్పైరీ డేట్ అయిపోయింది. అంటూ ఏదో ఒకసాకుతో వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది.

కార్యాలయంలో సార్లు ఉండరు...

నగరంలోని తూనికలు కొలతలశాఖ ప్రధాన కార్యాలయం ముషీరాబాద్ గాంధీనగర్‌లో ఉంది. అక్కడ హైదరాబాద్ జిల్లా అసిస్టెంట్ కంట్రోల్, సికింద్రాబాద్ పద్మారావునగర్‌లో రంగారెడ్డిజిల్లా అసిస్టెంట్ కంట్రోలర్ కార్యాలయాలు ఉంటాయి. ఇక్కడికి ఫిర్యాదు చేద్దామని వెళ్తే ఏఒక్కరూ కనిపించదు. కార్యాలయం తాళం వేశో ..లేదా ఒక్క అంటేండర్ మాత్రమే కార్యాలయంలో దర్శనమిస్తుంటారు. ఎప్పుడు వెళ్ళినా ఇదే తంతు సార్ వాళ్లు ఎక్కడికి వెళ్ళారని అడిగితే ఏమో నాకు తెలియదు అంటారు. ఇలా అధికారులు రోజూ ఎక్కడికి వెళ్తునారు ..ఏం చేస్తున్నారన్న సమాచారం కార్యాలయం సిబ్బదికి తెలియకుండా ఉంటుంది.

పదవీ గండం తప్పదా..?

మేయర్, డిప్యూటీ మేయర్‌తోపాటు మరో ఐదుగురు హాజరుకాని మరో 17 మంది కార్పొరేటర్లు..

మేయర్‌పై అసంతృప్తితోనే గైర్హాజరైనట్లు సమాచారం

30న ఉత్కంఠగా సాగనున్న కౌన్సిల్ మీటింగ్

విజయలక్ష్మి

హైదరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి ఏర్పాటు చేసిన సమావేశానికి పలువురు కార్పొరేటర్లు డుమ్మా కొట్టారు. అవిశ్వాస తీర్మానం, కౌన్సిల్ సమావేశంపై కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లతో మేయర్ మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతరెడ్డితోపాటు మరో ఐదురుగురు కార్పొరేటర్లు మహాలక్ష్మీ రామన్‌గౌడ్ (హిమాయత్‌నగర్)దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి(లింగోజిగూడ), ఉప్పల పాటి శ్రీకాంత్(మియాపూర్), సుజాతనాయక్ (హస్తినాపురం), సిఎన్‌రెడ్డి(రెహమత్‌నగర్) హాజరయ్యారు. అలాగే మాజీ డిప్యూటీ మేయర్ ఫసీయుద్దీన్ సహా 17 మంది కార్పొరేటర్లు హాజరు కాలేదు. మొదటి నుంచి కూడా మేయర్ వ్యవహార శైలిని తప్పుబడుతున్న కార్పొరేటర్లంతా ఈ సమావేశానికి మూకుమ్మడిగా డుమ్మా కొట్టినట్లు సమాచారం. సమావేశానికి ఎందుకు హాజరుకాలేదన్న విషయాన్ని కొందరు కార్పొరేటర్లతో ఆరా తీయగా, గడిచిన నాలుగేళ్లు కార్పొరేటర్లను లెక్కచేయని మేయర్ ఇపుడు తన సీటును కాపాడుకునేందుకు నిర్వహించిన సమావేశానికి తామెందుకు హాజరు కావాలంటూ వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి, రాష్ట్రంలో సర్కారు మారిన వెంటనే కాంగ్రెస్ పార్టీలో చేరారన్న కారణంతోనే ఆ పార్టీ కార్పొరేటర్లు ఆమెపై అవిశ్వాస తీర్మానం పెట్టి, గద్దె నుంచి దింపాలని భావిస్తుండగా, మేయర్ సొంత పార్టీ కాంగ్రెస్ కార్పొరేటర్లయితే కేవలం మేయర్ వైఖరే కారణంగా ఆమెను పదవీ నుంచి వీలైనంత త్వరగా దింపాలని కోరుకోవటం విశేషం.

అవిశ్వాసానికి బిఆర్ఎస్ విస్తృత ప్రయత్నం..

మరోవైపు మేయర్ విజయలక్ష్మీపై అవిశ్వాసం పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రయత్నాలు చేస్తోంది. ఇటీవల మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్పొరేటర్లు విందుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి సంబంధించి పలు అంశాలు చర్చకు వచ్చాయని, ఇందులో భాగంగానే మేయర్‌పై అవిశ్వాసం పెట్టాలని అంశం కూడా చర్చకు వచ్చినట్లు తెలియజేశారు. అయితే జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగి, మేయర్ పదవీ బాధ్యతలు స్వీకరించి వచ్చేనెల 10వ తేదీకి నాలుగేళ్లు పూర్తి అవుతుంది. దీంతో బీఆర్ఎస్ పార్టీ అవిశ్వాస తీర్మానం పెట్టాలనే ఆలోచనతో ముందుకు వచ్చింది. ఈ క్లిష్టసమయంలో మేయర్ నిర్వహించిన మీటింగ్‌కి కార్పొరేటర్లు డుమ్మా కొట్టడం ఆసక్తికరంగా మారింది. మీటింగ్‌కు హాజరు కాని కార్పొరేటర్లలో మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ వర్గం వారు ఉన్నారని తెలుస్తోంది. వీరంతా మేయర్ తీరుపై తీవ్ర అసహనంలో ఉన్నారని, అవిశ్వాసం పెడితే మేయర్ కు వ్యతిరేకంగా ఓట్లు వేస్తారనే ప్రచారం కూడా జరుగుతోంది. ఇదే నిజమైతే మేయర్ విజయలక్ష్మీకి పదవి గండం తప్పదా అనేది రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

30న కౌన్సిల్ మీటింగ్...

ఈనెల 30న జీహెచ్ఎంసీ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జరగనుంది. సమావేశానికి సభ్యులు అందరూ హాజరయ్యే అవకాశాలున్నాయి. మజ్లీస్ పార్టీమినహా మిగిలిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి లకు చెందిన కార్పొరేటర్లలో పార్టీలతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా మేయర్ వ్యవహార శైలిని వ్యతిరేకించేవారే ఎక్కువ మంది ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒకవేళ బిఆర్ఎస్ పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే మేయర్‌ను గద్దె దింపేందుకు తాను సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే బీజేపీ స్పష్టం చేయగా, కాంగ్రెస్ నుంచి కార్పొరేటర్లుగా గెలిచిన ఇద్దరితోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత చేరిన మరో 21 మందితో కలుపుకుని కౌన్సిల్‌లో కాంగ్రెస్ కార్పొరేటర్ల బలం 24 ఉన్నా, అయిదుగురు ఎక్స్ అఫిషియోలతో మొత్తం 29 మంది ఉంది. వీరిలో మేయర్‌ను సీటు నుంచి దింపాలని భావించే వారి సంఖ్యే ఎక్కువగా ఉండటం సొంత పార్టీలోనే మేయర్ పై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనం.

ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలి

ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మంద కృష్ణ

డప్పు వాయిస్తున్న ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ,న్యాయ వాదులు

చార్మినార్, జనవరి 28 ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి నెల 7వ తేదీన హైదరాబాద్‌లో వెయ్యి గొంతులు--లక్ష డప్పుల్ల మహా త్తరమైన సాంస్కృతిక ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు.తెలంగాణ రాష్ట్ర హైకోర్టు వద్ద మంగళవారం మాదిగ లాయర్స్ ఫెడరేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ఎంఆర్ఎస్‌పి అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయస్థానం గత సంవత్సరం ఆగష్టు నెల ఒకటివ తేదీన ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని తీర్పు ఇచ్చిందని,ఇంత వరకు ఎస్సీ వర్గీకరణ అమలు కాలేదని తెలిపారు. న్యాయస్థానం తీర్పును అమలుచేయటంలో ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని ఆయన తెలియజేశారు. ఎస్సీ వర్గీరణ ప్రజా సంఘం డిమాండ్ అని తమ న్యాయమైన పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరుతూ బార్ కౌన్సిల్ ప్రతినిధులు,సభ్యులను కలవటం జరిగిందని ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణను కొంత మంది స్వార్థ పరులు,ఒక సామాజిక వర్గానికి చెందిన అధికార పార్టీలోని జి.వెంకట స్వామి కుటుంబం, మల్లు కుటుంబం అడ్డుకోవటానికి ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన తెలియజేశారు.హైదరాబాద్ నగరంలో వచ్చే నెల 7వ తేదీన తలపెట్టిన లక్ష డబ్బుల గుండె చప్పుళ్ల మహాత్తరమైన సాంస్కృతిక ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని భాగస్వాములై శక్తిని ఇవ్వాలని కోరుతున్నానని మంద కృష్ణ మాదిగ తెలిపారు.ఈ కార్యక్రమంలో లాయర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వీరదాసు వెంకట రత్నంతో పాటు పలువురు తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్, హైకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రజావాణీలో దరఖాస్తులను స్వీకరిస్తున్న చిన్నారెడ్డి

ప్రజావాణీలో 12,459 దరఖాస్తులు...

బేగంపేట జనవరి 28,ప్రభాతవార్త : మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 12,459 దరఖాస్తులు అందాయి.అందులో 10,188దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్లకోసం వచ్చాయి.వీటిలో పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 252 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 110 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 51దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణీకి సంబంధించి5 దరఖాస్తులు,ఇతర శాఖలకు సంబంధించి 85దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అత్యధికంగా 10,188దరఖాస్తులు వచ్చాయి.రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి,చిన్నారెడ్డి ,స్టేట్ నోడల్ అధికారి దివ్యలు ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్‌కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెల్సుకున్నారు.

జలమండలి ఎండి అశోక్‌రెడ్డితో కాంగ్రెస్ నేతల బేటీ

ఉప్పల్, జనవరి 28 ప్రభాతవార్త : డ్రైనేజీ సమస్య పరిష్కారానికి సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేశారని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జలమండలి ఎండి అశోక్‌రెడ్డితో కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్ రెడ్డితోపాటు, కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, సర్ణరాజ్ తదితరులు బేటి అయి పలు అంశాలు చర్చించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని భారీగా నిధులు కేటాయించారని, కొత్తగా తాగునీటి పైప్‌లైన్ పనులతో పాటు, డ్రైనేజీపనులు చేపడతామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అకారపు అరుణ్, నాగశేషు, పి.మల్లారెడ్డి, నాగరాజు, కిషోర్, సందీప్, పూర్ణ యాదవ్, రాకేష్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

అశోక్‌రెడ్డితో బేటీ అయిన పరమేశ్వర్‌రెడ్డి, శ్రీదేవి, స్వర్ణరాజ్ తదితరులు

జైళ్ల శాఖ రిట్రీట్ 2024 ప్రారంభం

సైదాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: జైళ్ల శాఖ ఆధ్వర్యంలో రిట్రీట్ 2024 మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్య మిశ్రలు హాజరయ్యారు. జైళ్ల శాఖలో ఇప్పటి వరకు అమలవుతున్న సంస్కరణలు, రాబోయే రోజుల్లో చేట్టాల్సిన సంస్కరణలు, అడ్మినిస్ట్రేషన్ గురించి రిట్రీట్‌లో చర్చించనున్నారు. ఈ కార్యక్రమంలో ఐజి వై.రాజేష్, ఐజి ఎన్.మురళిబాబు, డిఐజి డాక్టర్ డి.శ్రీనివాస్, డిఐజి ఎం.సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రిట్రీట్‌లో పాల్గొన్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు, జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్య మిశ్రలు



రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి కార్యదర్శి విష్ణునాథ్‌ను కలిసిన నేతలు

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి కార్యదర్శిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

చార్మినార్, జనవరి 28 ప్రభాతవార్త : నామినేటెడ్, పార్టీ పదవులు నియామకాలు జరిగే సమయంలో హైదరాబాద్ ఏడు నియోజకవర్గాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సముచిత స్థానం కల్పించాలని కోరుతూ ఏఐసిసి కార్యదర్శి తెలంగాణ వ్యవహారాల ఇంఛార్జి కార్యదర్శి పి.సి.విష్ణునాథ్‌కు బహదూర్‌పుర, చార్మినార్, యాకుత్‌పుర నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జిలు పులిపాటి రాజేష్ కుమార్, ముజీబుల్లా షరీఫ్, కె.రవిరాజ్ వినతి పత్రం అందజశారు.కాంగ్రెస్ పార్టీ కోసం పాటు పడుతున్న నాయకులకు నామినేటెడ్ పదవులు,పార్టీ పదవులలో సముచితమైన స్థానం కల్పిస్తామని ఏఐసిసి కార్యదర్శి పి.సి.విష్ణునాథ్ హామి ఇచ్చారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ బోర్డు మెంబర్‌గా కన్నాభిరామ్

అడ్డగుట్ట,జనవరి 27 ప్రభాతవార్త: సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్ తుకారాంగేట్ ప్రాంతానికి చెందిన కిసాన్ మోర్చా అధ్యక్షుడు, బిజెపి నేత సి.హెచ్.కన్నాభిరామ్‌కు బిఎస్ఎన్ఎల్ నామినేటెడ్ మెంబర్‌గా నియమించినట్లు పి.హెచ్.పి.డైరెక్టర్ ఊర వ్సి సంగ్‌వాన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అడ్డగుట్టలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి పార్టీలో తన సేవలను గుర్తించి బిఎస్ఎన్ఎల్ అడ్వైజరీ మెంబర్‌గా బాధ్యతలు తప్పగించినందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మహంకాలి జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేకల సారంగపానీలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరిశీలకులుగా డేవిడ్ కడారి

కంటోన్మెంట్,జనవరి 27 ప్రభాతవార్త: సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లో నివాసం ఉంటున్న ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ నేషనల్ ఎగ్జిక్విటీవ్ ఉపాధ్యక్షులు డాక్టర్ రెవరెండ్ డేవిడ్ కడారిని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పరిశీలకులుగా నియమించినట్లు నేషనల్ కాంగ్రెస్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది.

మాట్లాడుతున్న చెన్నయ్య

మంద కృష్ణ మాలలపై విషప్రచారం మానుకోవాలి

మాల సంఘాల జేఏసి చైర్మన్ చెన్నయ్య

హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మాలలపై విషప్రచారం చేయడం మానుకోవాలని మాల సంఘాల జేఏసి చైర్మన్ జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు మగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో చెన్నయ్య మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకుడిగా, మాదిగ వర్గాలకు ప్రతినిధిగా కాకుండా బీజేపీ తొత్తుగా మాట్లాడుతున్నారన్నారని మండిపడ్డారు. మాలలకు మొదటి నుంచి అన్యాయం జరుగుతుందని, 85 శాతం మాదిగలే ప్రభుత్వ ఫలాలన్నీ తీసుకున్నారన్నారు. హైదరాబాద్లో జరిగిన సమావేశంలో వర్గీకరణ బాధ్యత తమదేనని చెప్పిన ప్రధాని మోదీ ఎందుకు వెనక్కి తగ్గారో చెప్పాలన్నారు. మందకృష్ణకు దమ్ముంటే ప్రధానితో ఒప్పించుకొని పార్లమెంట్‌లో బిల్లు పెట్టించుకొని వర్గీకరణ అమలు చేయించుకోవాలన్నారు. ఒకసారి వర్గీకరణ ఆగదని, మరో సారి మాలల అడ్డుకుంటున్నారని రెండు మాటలు మాట్లాడుతున్నాడని, 30 ఏండ్ల మాదిగ ల పోరాటాన్ని తనకు వచ్చిన పురస్కారానికి తాకట్టు పెట్టారన్నారు. మాలలపై చావుడప్పు కొడుతామంటున్న మందకృష్ణ ముందుగా పార్లమెంట్లో బిల్లు పెట్టని బీజేపీ అధిష్టానానికి కొట్టాలన్నారు. ఇకనైనా మాలలపై అనుచిత వ్యాఖ్యలు మానుకోకుండా తమ తడాకా చూపిస్తామన్నారు. ఈ సమావేశంలో చెరుకు రాంచందర్,బాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్లో తనిఖీ చేస్తున్న బాంబ్ స్కాడ్

ఢిల్లీ పబ్లిక్‌స్కూల్‌కు బాంబు బెదరింపు

ఆందోళనకు గురైన యాజమాన్యం... విద్యార్థులు

నాచారం, జనవరి 28 ప్రభాతవార్త: నాచారం డిల్లీ పబ్లిక్ స్కూల్‌కు మంగళవారం బాంబు బెదిరింపుకు పాల్పడ్డారు. ఇదే స్కూల్‌కు రెండో సారి బాంబు బెదిరింపులు రావడంతో కలకలం రేపుతోంది. మెయిల్ ద్వార పాఠశాల యాజమాన్యానికి బెదిరింపులు పంపినట్లు తెలుస్తోంది. దీంతో యాజమాన్యం, విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు బాంబ్స్ స్క్వాడ్ ద్వార స్కూల్లో పూర్తిగా తనిఖీలు చేశారు. గంటల తరబడి తనిఖీ చేసి ఎలాంటి బాంబ్ లేదని తేలడంతో బాంబ్స్ స్క్వాడ్ అధికారులు వెనుదిరిగారు. భద్రతా దృష్ట్యా విద్యార్థులు, స్కూల్ సిబ్బందిని స్కూల్ నుంచి ఖాళీ చేయించారు. బెదిరింపుల వెనుక ఉన్న వారిని పట్టుకునేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. బాంబు బెదిరింపులు రావడంతో ఒక్కసారిగా విద్యార్థుల తల్లితండ్రులు భయాందోళనలకు గురయ్యారు. పోలీసులు భద్రతను మరింత పెంచాలని,ఇలాంటి సంఘటనలు మళ్లి జరుగకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి,తండ్రులు కోరుకుంటున్నారు.

విద్యార్థిని ఆత్మహత్య

నాచారం, జనవరి 28 ప్రభాతవార్త: నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ విద్యార్థిని అనుమానాస్పదస్థితిలో ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మ్యల్లాపూర్ ఎస్వినగర్‌కు చెందిన విద్యార్థిని పూజిత(20) ఓ ప్రైవేట్ కళాశాలలో ఎంబీఏ చదువుతుంది. ఇదిలా ఉండగా పూజిగత రాత్రి అందరు నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు స్థానికులు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రేటర్‌లో మౌలిక సదుపాయాల కల్పనపై ఫోకస్

మేయర్ గద్వాల విజయలక్ష్మి

చిలుకానగర్‌లో మాడల్ స్మశానవాటిక పనులు ప్రారంభిస్తున్న మేయర్, డిప్యూటి మేయర్

ఉప్పల్, జనవరి 28 ప్రభాతవార్త : గ్రేటర్ పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక పోకస్ పెట్టినట్లు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చిలుకానగర్‌లో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మాడల్ శ్మశానవాటిక పనులను డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతరెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్ఇ నిత్యానందం తదితరులతో కలిసి శంకుస్థాపనచేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పిస్తా హౌజ్ వద్ద పుట్‌ఒవర్ బ్రిడ్జితోపాటు, ఖాళీ స్థలంలో పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాంక్ కాలనీలో ఒపెన్ డ్రైనేజీ పనులను అంచనాలు రూపొందించాలన్నారు. చిలుకానగర్ ప్రధాన రహదారి నుంచి వస్తున్న మురుగునీటి నుంచి సమస్య పరిష్కారానికి జలమండలి ఎండితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అజ్మత్‌నగర్, నార్త్ కల్యాణపురి వద్ద పార్కులు అభివృద్ధి చేయాలని, విసాతత్ ఎన్‌క్లేవ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఇందిరానగర్‌లో ప్రస్తుతంఉన్న కమ్యూనిటిహాల్ తొలగించి కొత్తగా మల్టీపర్పస్ హాల్ నిర్మించాలని అధికారులను సూచించారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ

మాట్లాడుతున్న నల్లమల్లారెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు

హైడ్రా చర్యలను ఖండిస్తున్నాం : మల్లారెడ్డి

హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త: ఏకపక్ష వైఖరితో మా గోడు వినకుండా, మా పట్టా భూములలోని ప్రహరీగోడతో పాటు కోట్లు ఖర్చు చేసి అందంగా నిర్మించుకున్న కాలనీలో డివైడర్లతో సహా పలు నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని విద్యా సంస్థల అధినేత నల్ల మల్లారెడ్డి, దివ్యానగర్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లారెడ్డితో పాటు అసోసియేషన్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, రాజా రెడ్డి,ఉషాకాంత్, ఎం డి హైదర్ లుమాట్లాడారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీలోని కొర్రముల, కాలివాని సింగరంలోని దివ్యానగర్ ఫేజ్ నెంబర్ 1,2, 3, 4ఎ,4బి ,5ఎ, 5ది, 6 లలో 3500 ప్లాట్లలో, 300 ఇండ్లలో కాలనీ వాసులు నివాసం ఉంటున్నారని,1989లో రైల్వే, పోస్ట్ ఆఫీస్ లలో పని చేస్తున్న ఉద్యోగులు ఇక్కడ స్థలాలను కొనుగోలు చేసుకొని స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఈ కాలనీ మూడు వైపులా నిర్మానుష్య ప్రదేశం, అటవీ ప్రాంతం ఉండడంతో రక్షణ కోసం చుట్టూ నాలుగు కిలోమీటర్ల మేర ప్రహరీ గోడను నిర్మించుకున్నామని, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి కాలనీని అందంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు. ఐతే గత మూడు రోజుల క్రితం కాలనీ వాసుల మనోభావాలకి వ్యతిరేఖంగా, ఏకపక్షంగా వ్యవహరిస్తూ కాలనీ ప్రహరీ గోడ, డివైడర్లను హైడ్రా అధికారులు కూల్చివేశారని తెలిపారు. హైడ్రా కమీషనర్ ను ఇదే విషయమై ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు. అక్కడి కొంతమంది స్థానిక నాయకులు చెప్పినట్టు వింటూ మావద్ద మా భూములకు సంబందించిన పత్రాలు అన్ని సరైనవే అని చెప్పినా వినకుండా అన్యాయంగా కూల్చివేతలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ విషయంపై కోర్టును సంప్రదించామని, త్వరలో మరోమారు తన పరువుకు భంగం కలిగేలా హైడ్రా అధికారులు ప్రవర్తించినందున పరువు నష్టం దావా వేయనున్నట్లు మల్లారెడ్డి పేర్కొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, జనవరి 28 ప్రభాతవార్త : అభివృద్ధి పనులతోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం బన్సీలాల్‌పేట డివిజన్‌లోని మేకలమండిలో 19.25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ రీమోడలింగ్ పనులను తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను ఎంతో అభివృద్ధి చేసి దీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చేశామని చెప్పారు. అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. అవసరమైన ప్రాంతాలలో నూతన వాటర్, సీవరేజ్ పైప్ లైన్‌లను ఏర్పాటు చేయడమే కాకుండా అనేక ప్రాంతాల్లో పాత పైప్ లైన్‌లను ప్రస్తుత అవసరాలను దృష్టిలో ఉంచుకొని పైప్ లైన్‌ల సామర్థం పెంచామని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, అధికారులు ఆంజనేయులు, వాటర్ వర్క్స్ ఆశిష్, శానిటేషన్ అధికారి వెంకటేష్, ఎలెక్ట్రికల్ శ్రీనివాస్ రెడ్డి, స్ట్రీట్ లైట్ అనూష, నాయకులు లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, రాజు, ఏసూరి మహేష్, లక్ష్మీపతి, రమణ, శ్రీకాంత్ రెడ్డి, ప్రేమ్ కుమార్, అంబులెన్స్ సురేష్, మహేందర్ గౌడ్, అరుణ్ గౌడ్, కుమార్ యాదవ్, అబ్బాస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

సమస్యను పరిష్కరించాలని కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

నార్సింగి, జనవరి 28 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ వినాయక్‌నగర్ కాలనీలో డ్రైనేజి సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాలనీ అసోసియేషన్ ప్రతినిధుల బృందం మంగళవారం కమీషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మురళీ కృష్ణ, కోశాధికారి బాలు మాట్లాడుతూ వినాయకనగర్ కాలనీలో డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉందని, కాలనీ ఏర్పడి పదేళ్లవుతున్నా మా కాలనీలో మౌళిక వసతులు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్ల నుంచి మా కాలనీలోని వారమంతా పన్నులు కడుతున్నామని, ఓట్లు వేస్తున్నామని, అయినా మా ప్రధాన సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. పలుమార్లు రాజకీయ నాయకుల దృష్టికి మా సమస్యను తీసుకెళ్లినా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో అయినా మా కాలనీలో మౌళిక వసతులు కల్పించాలని కోరుతున్నామని కమీషనర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరామన్నారు. కమీషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో కాలనీ సభ్యులు కృష్ణ, శ్రావణ్, సందీప్, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

సిబ్బందిపై దాడిచేసినవారిపై చర్యలు తీసుకోవాలి

మలక్‌పేట్, జనవరి 28 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా స్పెషల్ గ్రేడ్ సెక్రటరీ దామోదర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు దాడిని నిరసిస్తూ మంగళవారం మలక్‌పేట్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటి ఉద్యోగుల సెంట్రల్ అధ్యక్షులు, కార్యదర్శి పిలుపుమేరకు కార్యాలయం ముందు నిరసన చేశారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎస్ మాట్లాడుతూ ఎస్‌జీఎస్‌పై దాడి హేమమైన చర్య అన్నారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చైర్‌పర్సన్ చెకోలేకర్ లక్ష్మి మాట్లాడుతూ రైతుల ముసుగులో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు దాడులు చేయటం సిగ్గుచేటర్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న చైర్మన్ సిబ్బంది

మహాకుంభమేళాకు విమాన సర్వీసులు పెంచాలి

ముషీరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త: ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు కోట్లాదిమంది భక్తులు తరలి వెళ్తున్న నేపథ్యంలో విమాన సర్వీసులు పెంచాలని, అదేవిధంగా రవాణా ఛార్జీలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కోర్టులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణాది భారతీయులకు భక్తిభావం ఎక్కువగా ఉంటుందని,144 ఏళ్లకు ఒక్కసారి జరిగే మహాకుంభమేళాలో స్నానమాచరించి, పునీతులు కావాలనే కోరిక అనేక మందికి ఉన్నప్పటికీ ప్రయాణ సౌకర్యం లేకపోవటం వల్ల వెళ్లలేకపోతున్నామని బాధపడుతున్నారని తెలిపారు. తెలంగాణ నుండి ప్రయాగ్‌రాజ్‌కు రోడ్డు ప్రయాణం చేయాలంటే దాదాపు నాలుగైదు రోజులు ప్రయాణానికే సరిపోతుందని, విమాన ప్రయాణం చేద్దామంటే విమానాలు తక్కువగా ఉండి, చార్జీలు అధికంగా ఉండటం వల్ల అనేక మంది ఇబ్బందులు



మాట్లాడుతున్న తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో దాదాపు 50 వేల మంది న్యాయవాదులు ఉన్నారని, వారందరికీ కూడా త్రివేణి సంగమంలో జరుగుతున్న కుంభమేళాకు వెళ్లాలని ఉన్నా, ప్రయాణ ఇబ్బందులవల్ల వెళ్లలేకపోతున్నామన్నారు. కేంద్రంలో విమానశాఖ మంత్రిగా మన తెలుగువ్యక్తి రామ్మోహన్‌నాయుడు ఉన్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి, ఎక్కువ విమానాలు ప్రయాగ్‌రాజ్‌కు ఏర్పాటుచేసి, విమాన ఛార్జీలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అనంతసేన్, తిరుమల్‌రెడ్డి, శంకర్‌రావు, డి.రాంరెడ్డి, భాస్కర్, సముద్రాల రమేష్, కొంతం గోవర్ధన్‌రెడ్డి, రాంచందర్ రావు, నాగేశ్వర్‌రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన స్థానిక ఎన్నికల్లో మున్నూరుకాపులకు సీట్లు ఇవ్వండి

మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు

హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన మున్నూరుకాపులకు సీట్లు కేటాయించాలని ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం కాచిగూడలోని మున్నూరు కాపు మహాసభ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల్లో అత్యధిక జనాభా కల్గిన మున్నూరుకాపులను విస్మరిస్తే ఆయా పార్టీలకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. మున్నూరుకాపు మహాసభకు రూ.2 కోట్ల పైచీలుకుతో నగరంలోని గన్ ఫౌండ్రిలో ప్రాపర్టీని కొనుగోలు చేయడం జరిగిందని, ఇది మహాసభ చరిత్రలోనే ప్రధానమైందని అన్నారు. కొంతమంది బోగస్ సంస్థ మున్నూరు కాపు మహాసభ పేరుతో రూ.200లకే జీవితకాల సభ్యత్వం ఇస్తామని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని, ఆ సభ్యత్వానికి మున్నూరు కాపు మహాసభకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మున్నూరు కాపులు ఎవరూ రూ.200 సభ్యత్వం తీసుకుని మోసపోవద్దని ఆయన సూచించారు. మున్నూరుకాపు బైలా ప్రకారం మే నేలలో రూ.500లతో మహాసభ సభ్యత్వాన్ని ప్రారంభిస్తున్నామని, సభ్యత్వ నమోదు అనంతరం

మాట్లాడుతున్న మణికొండ వెంకటేశ్వర్‌రావు

మహాసభ ఎన్నికలను నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మహాసభకు సంబంధించిన బ్యాంక్ అకౌంట్ల లావాదేవీలన్నీ తామే నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. తమ ఆదీనంలో నడుస్తున్న మహాసభకే ఇన్‌కాంటాక్స్ నుంచి రిఫండ్ డబ్బులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. బోగస్ మున్నూరు కాపు సంఘాల మాయలో పడి మున్నూరుకాపులు మోసపోవద్దని ఆయన కోరారు.ఎవైనా అనుమానాలుంటే నివృత్తి చేసుకోవ డానికి మున్నూరుకాపులు కాచిగూడలోని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ కార్యాలయంలో సంప్రదించవచ్చునని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో మహాసభ ప్రతినిధులు మణికొండ రమేష్‌కుమార్, ఏనుగుల మాణిక్ ప్రభు, జోన్నాడ శ్రీకాంత్, లింగిశెట్టి హనుమంతరావు, కొంతం సురేష్ బాబు, పుంజాల దత్తుమూర్తి, గోపాల రాధాకృష్ణ. ప్యాట రవీందర్ కుమార్, ఐలీ శ్రీనివాస్, కొరివి వేణుగోపాల్, బిల్లకంటి రవికాంత్ రావు, సరిగిరి పవన్కుమార్, వెంకటేశ్వర్ రావు, కందికట్ల భాస్కర్, మాద ప్రమోద్ కుమార్, కట్టెల సుభాష్, కొత్త కల్పన తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంగా అవకాశం కల్పించిన వారికి రుణపడి ఉంటా

మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త: గడచిన ఐదేళ్ల కాలంలో డిప్యూటీ మేయర్‌గా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు సేవ లందించే అవకాశం కల్పించిన వారందరికీ రుణపడి ఉంటానని తాజా మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ అన్నారు. తన పదవీ కాలం పూర్తయిన సందర్భంగా మంగళవారం రాక్‌టౌన్ కాలనీలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల్లో తనకు బాలాపూర్ సర్పంచ్‌గా, బడంగ్‌పేట్ నగర పంచాయతీ కౌన్సిలర్‌గా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌గా పనిచేసే భాగ్యం దక్కిందనీ ఈ అవకాశాలు రావడానికి క్షేత్ర స్థాయిలో కారణమైన బాలాపూర్ గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. కార్పొరేషన్‌లో ఏ పార్టీతో సంబంధం లేకుండా ఒక్కడిగా కార్పొరేటర్‌గా ఉన్న తనను ఏకంగా డిప్యూటీ మేయర్ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తాను ఎన్నిక కావడానికి సహకరించిన

మాట్లాడుతున్న ఇబ్రాం శేఖర్

మేయర్‌కు, కార్పొరేటర్లందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. మూడు ప్రజాప్రతినిధిగా ఎన్నిక కావడానికి దోహదపడిన రిజర్వేషన్లకు కారణమైన అంబేద్కర్ ఆశయ సాధన కోసం జీవితాంతం పని చేస్తానని శేఖర్ స్పష్టం చేశారు.

ప్రభుత్వ పాఠశాలలకు బడ్జెట్ విషయంలో బాధ ఉంది

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో గడచిన ఐదేళ్ల కాలంలో రూ.450 కోట్ల అభివృద్ధి పనులు చేశామనీ ఇందులో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకంగా కాదనీ అయితే పేదలు, బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేషన్ తరపున బడ్జెట్‌ను కేటాయించలేదనే బాధ తనను కలచివేస్తున్నదని శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు కనీసం కూ.కోటి కేటాయిద్దామని తాను అన్నా పాలక వర్గం సహకరించలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రభుత వ పాఠశాలలకు కార్పొరేషన్ బడ్జెట్ ఇవ్వడానికి పర్మిషన్ లేదని నిబంధనలు ఉన్నాయని అందరూ అనడం సరికాదని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆడపిల్లల ఆత్మ గౌరవ సమస్యలు, బాత్రూంలు, పారిశుధ్యం కోసం తాను పోరాడానని అయితే ఫలితం మాత్రం రాలేదని ఆయన అన్నారు. మున్ముందు బిఎస్‌పి పార్టీ తరపున ప్రభుత్వ పాఠశాలలను స్థానిక సంస్థల పరిధి కిందకు తీసుకువచ్చే విధంగా పోరాటాలు చేస్తానని శేఖర్ స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్‌గా ఐదేళ్ళ కాలంలో తనకు వచ్చే రూ.35 వేల జీతాన్ని తాను పేద పిల్లల చదువులకు, ప్రభుత్వ పాఠశాలలకు, లైబ్రరీలకు, డిక్షనరీల కోసం ఇచ్చానని ఆయన గుర్తు చేశారు.

తుల్జా భవానీ సేవలో సబితారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త: మహారాష్ట్రలోని ఉస్మాన్‌నగర్ జిల్లాలోనున్న తుల్జాభవానీ దేవాలయాన్ని మంగళవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితారెడ్డి సందర్శించి పూజలు చేశారు. తుల్జాభవానీ అమ్మవారి దర్శనార్థం కుమారులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కళ్యాణ్‌రెడ్డి, మనుమడితోపాటు కుటుంబసభ్యులు, మహేశ్వరం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి తుల్జాపూర్‌కు తరలివచ్చారు. ఈ సందర్భంగా పూజారులు ఆమెకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనీ రాష్ట్ర ప్రజలు, మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

బిజెపి పోరాటంతోనే శ్మశానవాటిక అభివృద్ధి పనులు

ఉప్పల్, జనవరి 28 ప్రభాతవార్త : బిజెపి పోరాటంతోనే చిలుకానగర్ స్మశానవాటిక అభివృద్ధి పనులు చేపడుతున్నారని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం అధికారులకు స్మశానవాటిక పనుల విషయంపై ఫిర్యాదు చేశారు. స్మశానవాటిక అభివృద్ధి కోసం గత ఐదు సంవత్సరాల నుంచి అనేక పోరాటాలు చేశామని, రూ.2 కోట్లతో పనులు చేపడుతున్నట్లు శిలాఫలకంపై ఉందని, అయితే డిపిఆర్ మరో విధంగా ఉందని ఆరోపించారు. గతంలో రూ.3 కోట్లతో పనులు చేపడుతున్నామని చెప్పి తిరిగి రూ.2 కోట్లు మాత్రమే మంజూరు చేశారని పేర్కొన్నారు. స్మశానవాటికలో పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై అధికారులకు ఫిర్యాదు చేస్తున్న దేవసాని బాలచందర్

అక్రమార్కులకు సహకరిస్తున్న రెవెన్యూ యంత్రాంగం: ఆకుల సతీష్

నిజాంపేట, జనవరి 28 ప్రభాతవార్త: అప్రోచ్ రోడ్డు లేకుండా అడ్డదారిలో అనుమతులు తీసుకున్న ఆకృతి కన్‌స్ట్రక్షన్స్‌కు ప్రభుత్వ భూమి కేటాయింపు చర్యలు రెవెన్యూ యంత్రాంగం దందాకు నిదర్శనమని ఆకుల సతీష్ పేర్కొన్నారు. ఆకృతి సంస్థకు అనుకూలంగా అధికారులు సహకరించడాన్ని నిరసిస్తూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయంవద్ద వివిధ పార్టీల నాయకులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ బాచుపల్లి సర్వేనంబర్ 453లో సుమారు 1700గజాల స్థలంలో ఆకృతి సంస్థ హెచ్ఎండిఏ నుండి అనుమతులు పొందారు. సదరు నిర్మాణాలకు అనుమతులు తీసుకున్న సమయంలో అప్రోచ్ రోడ్డు కోసం సర్వేనంబర్ 454లోని ప్రభుత్వ స్థలాన్ని చూపినట్లు తెలిపారు. ఈవిషయమై హెచ్ఎండిఏ, రెవిన్యూ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదులు చేశామన్నారు. నాడు స్పందించిన తహసీల్దార్ ప్రభుత్వ స్థలంలో బోర్డును ఏర్పాటు చేయడంతోపాటు స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయాలని ఎన్ఎంసి కమిషనర్‌కు లేఖ రాశారని పేర్కొన్నారు. కాగా కొంతమంది పెద్దలు జోక్యం చేసుకోవడం రెవెన్యూ యంత్రాంగం ఆకృతి సంస్థ ఆక్రమించిన స్థలంను సంస్థకు కేటాయించేందుకు ఎటువంటి అభ్యంతరాలు లేవంటూ పై అధికారులకు నివేదిక ఇవ్వడం అనుమానాలకు తావిస్తోందన్నారు. పేదలకు ప్రభుత్వ స్థలం రెగ్యూలరైజ్ చేయడంతో నిర్లక్ష్యంగా వ్యవహరించిన రెవిన్యూ యంత్రాంగం బడాబిల్డర్లకు అంటగట్టడంలో ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఆరోపించారు. మండల పరిధిలో అనేక చోట్ల ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్న చర్యలు చేపట్టని తహసీల్దార్ వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు ఆకృతి సంస్థకు స్థలం కేటాయింపు నిలిపివేసి, అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆగం పాండుముదిరాజ్, అమలేశ్వరి, అరుణ్ రావు, ముఖేష్, సుధాకర్‌రెడ్డి, కవితారెడ్డి, ఎల్లస్వామి, పాండు, శ్యామ్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆకృతి సంస్థ ఆప్రోచ్ రోడ్డుగా చూపిన ప్రభుత్వ స్థలంలో బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం(ఫైల్)

శృంగేరి శంకరమఠంలో 'హరికథా మహోత్సవాలు'

చిక్కడపల్లి, జనవరి 28 ప్రభాతవార్త: కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వరనయంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదినోత్సవాలను పురస్కరించుకుని 'హరికథా మహోత్సవాలు' ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు నిర్వాహక సంస్థ అధినేత మద్దాళి రఘురామ్ వివరించారు. మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి ఒకటవ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు ఈ మహోత్సవాలు నల్లకుంటలోని శృంగేరి శంకరమఠంలో జరుగుతాయని, ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి హాజరై మహోత్సవాలను ప్రారంభిస్తారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగే ఈ సభలో హరికథాభాగవతారిణి మువ్వపాటి అరుణాదేవిచే 'నర్తనశాల' హరికథాగానం, 2న జరిగే సభకు ముఖ్యఅతిథిగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నూతి రామ్మోహనరావు పాల్గొంటారని, 'సుందరకాండ' అంశంపై హరికథాగానాన్ని పాలరామాంజనేయులు(భీమవరం), 3న పాట్నా హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి హాజరవుతారని, 'భక్త మార్కండేయ' అంశంపై యడవల్లి రమణయ్య(ప్రొద్దుటూరు)చే హరికథాగానం ఉంటుంది. 4న ముఖ్యఅతిథిగా పూర్వన్యాయమూర్తి జస్టిస్ గ్రంథి భవానీప్రసాద్ హాజరవుతారని, డాక్టర్ వై.వెంకటేశ్వర్లు(తిరుపతి) భాగవతార్ చే 'శ్రీనివాసకల్యాణం' అంశంపై హరికథాగానం, 5నజరిగే సభకు ముఖ్యఅతిథిగా విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ పి.రజనీ హాజరవుతారు. జోగులాంబ గద్వాల్‌కు చెందిన గద్వాల్ కాశీవిశ్వనాథ్ భాగవతార్‌చే 'పార్వతీకల్యాణం' అంశంపై గానం ఉంటుంది. 6వతేదీన ముఖ్యఅతిథిగా మాజీ కేంద్రమంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి హాజరవుతారని, సభకు పూర్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ.సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహిస్తారని, అనగాని నరసింహ(వరంగల్) భాగవతారిణిచే 'రుక్మిణీ కళ్యాణం' అంశంపై గానం చేస్తారని, ఏడవ తేదీన సభకు దూరదర్శన్ పూర్వ సీఈవో డాక్టర్ పాలకుర్తి మధుసూదన్‌రావు, బుర్రా పద్మనాభశర్మ(విజయవాడ)చే 'భక్తపోతన' అంశంపై హరికథ ఉంటుందని, ఇదే సభలో డాక్టర్ కె.వి.రమణాచారిలను సత్కరిస్తారు. వయోలిన్‌పై ధూళిపాల శ్రీనివాసమూర్తి, మృదంగంఎపై రాయప్రోలు సుధాకర్ వాద్యసహకారాన్ని అందిస్తారు.

ఆపరేషన్ రోప్ ఆపాలని డిజిపికి వినతి

సికింద్రాబాద్, జనవరి 28 ప్రభాతవార్త : నగరంలో ట్రాఫిక్ పోలీసులు ఆపరేషన్ రోప్ పేరుతో వీధి వ్యాపారులను రోడ్డు పాలు చేస్తున్న చర్యలను తక్షణమే నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్‌కు లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధి బృందం మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఎన్నో సంవత్సరాలనుండి వీధి వ్యాపారం చేస్తూ తమ జీవనం సాగిస్తున్న చీరు వ్యాపారుల పట్ల ట్రాఫిక్ పోలీసులు విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్నరని ఈ విషయంలో డీజీపీ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్‌గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో హైదరాబాద్ సీపీకి తగు ఆదేశాలు జరిచేస్తానని డీజీపీ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చినట్లు పవన్ కుమార్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ యాదవ్, మిట్టపల్లి బాబురావు, జగదీష్ గౌడ్, కృష్ణ ముదిరాజ్, అశోక్ చారి, అజిజ్, శైలందేర్, రవీందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతలో బండ్లగూడను నెంబర్ వన్‌గా నిలుపుతాం

- కమిషనర్ శరత్‌చంద్ర

మాట్లాడుతూ కమిషనర్ శరత్‌చంద్ర

నార్సింగి, జనవరి 28 ప్రభాతవార్త : పరిశుభ్రతలో బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌ను నెంబర్ వన్‌గా నిలిపేందుకు రేయింబవళ్లూ కష్టపడుతున్నామని కమిషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. మంగళవారం బండ్లగూడ కార్పొరేషన్‌లోని అన్ని మాంసాహార దుకాణాల నుంచి వ్యర్థాలను సేకరించే ప్రక్రియపై బహిరంగ వేలం పాట వేశారు. మెరైన్ ఫుడ్స్ అండ్ ఫీడ్ సంస్థ 2025-2028.మూడేళ్ల వరకు ఏటా రూ.లక్షా 19వేలు చెల్లించేందుకు వేలంపాటపాడి, నిర్వహణ బాధ్యతను దక్కించుకుంది. ఇందుకు సంబంధించిన అన్ని రకాల ఒప్పందాలను అధికారులు చేసుకున్నారు. అనంతరం కమీషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ ఇక నుంచి కార్ప

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

గ్రంథాలయాలను ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

కంటోన్మెంట్, జనవరి 27 ప్రభాతవార్త: గ్రంథాలయాలను అత్యున్నత ప్రమాణాలతో బహుళ అంతస్థులు నిర్మించి అన్నిరకాల పుస్తకాలు, ల్యాప్ టాప్‌లు కల్పించి అధునాతన వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మంగళవారం నియోజకవర్గంలోని బొల్లారం,లాల్‌బజార్, తాడ్‌బండ్ ప్రాంతాల్లోని గ్రంథాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లాంటి పోటీ పరీక్షల్లో ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు అనుగుణంగా స్టడీ మెటీరియల్ గ్రంథాలయాల్లో కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఇంజనీర్లు ప్రసాద్, బుగ్గయ్యగౌడ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు మురళీముదిరాజ్, బల్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న జంపన ప్రతాప్

కంటోన్మెంట్, జనవరి 27 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాల పేద విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. బోయిన్‌పల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డేను పురస్కరించుకొని నిర్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొన్న విజేతలకు జంపన బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ చాముండేశ్వరీ, టీచర్లు గౌస్ మొహినుద్దీన్, వెంకటశ్యామల, రాజరాజేశ్వరీ, గాయత్రి, అనిత, నాయకులు సాయిబాబాయాదవ్, బండి శ్రీనివాస్ షకీబ్ పాల్గొన్నారు.

వీధి దీపాలు మరమ్మతులు చేయించిన కార్పొరేటర్

అడ్డగుట్ట, జనవరి 27 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో వీధిదీపాలు సక్రమంగా వెలిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నశ్రీనివాస్ తెలిపారు. మంగళవారం తుకారాంగేట్ నందనార్‌నగర్, ఇంద్రానగర్, సీకాలనీ పరిసర ప్రాంతాల్లో పర్యటించి వీధిదీపాలను మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, వడ్డెర ఎల్లయ్య, నర్సింగ్, దేవయ్య, శంకర్, ఎండి. ఇస్మయిల్, కిట్టు, పొన్నాల రాజు, అమర్, శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలి : పిడమర్తి రవి

మాదిగ విద్యార్థి యువగర్జన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పిడమర్తి రవి

కంటోన్మెంట్, జనవరి 27 ప్రభాతవార్త: మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని,జిల్లాలవారీగా ఎస్సీ వర్గీకరణ జరగాలని తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. మంగళవారం లాల్‌బజార్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు జరుపుకునేందుకు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేస్తారని పూర్తి నమ్మకం ఉందన్నారు. ఎస్సీ వర్గీకరణను రాష్ట్రంలో ప్రవేశపెట్టి మాదిగలకు 12 శాతం కల్పించాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 2వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో తలపెట్టనున్న మాదిగల విద్యార్థి యువగర్జనను విజయవంతం చేసేందుకు మాదిగలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ సంద్రు నర్సింహమాదిగ, మీసాల మల్లేశ్‌మాదిగ, వేణుగోపాల్‌మాదిగ, స్టాలీన్, తిరుపతి, డి.సత్యనారాయణ, సదానందం, శ్యామ్‌సన్ రాజు, వేణు, ప్రవీన్, సాంబ శివ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : బోయ నగేష్

యాకుత్‌పుర, జనవరి 28 ప్రభాతవార్త : ఇంటి పరిసరాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాంగ్రెస్‌పార్టీ చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ఇంఛార్జి బోయ నగేష్ అన్నారు. జంగమ్మెట్ డివిజన్ పరిధిలో ఉన్న ఫలక్‌నుమా జూనియర్ కళాశాల క్రికెట్ స్టేడియం వాకింగ్ ట్రాక్‌లో చెత్త చెదారం పడి ఉండటంతో జిహెచ్ఎంసి అధికారులు,సిబ్బందిని పిలిపించి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఉద్యోగులు.సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని ఎన్నికల్లోనూ తెలంగాణ ప్రజారాజ్యం పోటీ

సైఫాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు అన్ని ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ ప్రకటించింది. యువత రాజకీయాల్లోకి వస్తే అవినీతి లేని ప్రభుత్వం సాధ్యమవుతుందని, ప్రజలకు న్యాయం జరుగుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ యువతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ చెప్పారు. ఈ మేరకు మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయితీలకు, 5817 ఎంపిటిసి స్థానాలకు, 539 జెడ్‌పిటిసి స్థానాలకు పోటీ చేస్తుందని, అలాగే ఈ ఏడాది డిసెంబరులో జరిగే జిహెచ్ ఎంసి ఎన్నికల్లో పోటీ చేస్తామని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పార్టీని బలోపేతం చేసి వచ్చే అసెంబ్లీ 2028లో బలమైన అభ్యర్థులకు బరిలోకి దించుతామన్నారు. అధికారమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు

మాట్లాడుతున్న జిలుకర రవికుమార్

పనిచేస్తారని, అలాగే అన్ని గ్రామ, మండల, రెవిన్యూ , నియోజకవర్గాలు, జిల్లా స్థాయిలో నూతన కమిటీలను వేస్తామని, ఇందులో యువతకు అత్యధికంగా ప్రాధాన్యత కల్పిస్తామని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని, ఈ విషయాన్ని ప్రజల ముంగిట ఉంచుతామని, రాష్ట్రాన్ని అవినీతి కుంభకోణాలలో ముంచిన బిఆర్ఎస్ పార్టీని, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపిని ఓడించడమే తమ పార్టీ లక్ష్యమని, అలాగే సామాజిక తెలంగాణ సాధించడం కోసం తమ పార్టీ ముందుకు వెళుతుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు చెరుకూరి రత్నరాజు, దాసరి శ్యామ్‌రావు, స్టీవెన్, మేకల సారయ్య, భక్తుల ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపేందర్‌రెడ్డి

పెన్షనర్ల సమస్యను సిఎంతో చర్చిస్తా

-నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి

చిక్కడపల్లి, జనవరి 28 ప్రభాతవార్త: తెలంగాణ జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్ల కార్యవర్గ సమావేశం మంగళవారం అశోక్‌నగర్ నగర గ్రంథాలయ సంస్థ ఆవరణలో కొక్కుల దేవేందర్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా నగర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కే. ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల జేఏసీ అధ్యక్షులు కె.లక్ష్మయ్య హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల పెన్షన్ల ముఖ్యమైన సమస్య 010, హెల్త్ కార్డుల గురించి ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక భారం లేనందున ఈ విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర పెన్షనర్ల జేఏసీ కమిటీ అధ్యక్షులు కె.లక్ష్మయ్య మాట్లాడుతూ పెన్షనర్ల ఎన్నో విషయాలు ప్రభుత్వ దృష్టి తీసుకెళ్లి ఎన్నో పరిష్కారము చేసామని, అలాగే ఎటువంటి ఆర్థిక భారం లేనందున మీకు న్యాయబద్ధంగా ఉన్నందున జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల పెన్షనర్లకు 010 పద్దు ద్వారా ట్రెజరీ జీతాలు పెన్షన్లు ఇప్పించటానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిద్దుల జ్ఞానేశ్వర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి జి.సత్యనారాయణ, లైబ్రరీ పెన్షనర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమశివయ్య, కోశాధికారి దాచేపల్లి బుచ్చయ్య, తుమ్మ సత్యనారాయణ, కే వీరప్ప,అముక్తమాల్యద, రాష్ట్ర కార్యవర్గంతో పాటు 10 ఉమ్మడి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

ఉప్పల్, జనవరి 28 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మిమాధవి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం రామంతాపూర్‌లోని పాలిటెక్నిక్ కళాశాలలో ఎస్ఐ రమేష్, ఆర్ఎస్ఐ నరేష్ తదితరులతో కలిసి పాలిటెక్నిక్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రజలకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలపై ప్రయాణిస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా వాహనదారులకు సీటు బెల్ట్ ధరించడం, హెల్మెట్ ధరించడం, నిబంధనలు పాటించడంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరు సీటు బెల్ట్ ధరించాలని, వాహనదారులు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తచింతామణి పద్యనాటకంలో ఒక దృశ్యం

ఆకట్టుకున్న పద్యనాటకాలు

నాంపల్లి, జనవరి 28 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, వంశీమిత్ర నాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో బలిజేపల్లి లక్ష్మీకాంతం రచించిన సత్యహరిశ్చంద్రీయమ్, కాళ్ళకూరి నారాయణరావు రచించిన భక్తచింతామణి మహత్తర పద్యనాటక ప్రదర్శనలు రసరమ్యం, జనరంజకంగా ప్రదర్శింపబడ్డాయి. తెలుగు నాట రంగస్థల రంగానికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కళాకారులు అద్భుతంగా ప్రదర్శించిన ఈపద్యనాటకాలు విచ్చేసిన అశేష ప్రేక్షకులు, నాటకప్రియులను రంజింపజేసాయి, రాగయుక్తంగా పద్యాల ఆలాపనతో సన్నివేశాలు ఆబాలగోపాలాన్ని అలరించాయి. ఈసందర్భంగా జరిగిన సభాకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ కలెక్టర్ జి.వసుంధర, ఇతర అతిథులు జి.శరత్‌రెడ్డి, ఎం.అశోక్ కుమార్, శ్రీనివాసరావు, వెంకటాచార్యులు తదితరులతో కలిసి పద్యనాటక కళాకారులను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు. నేటికీ పద్యనాటకాలు, కళాకారులు, సాంకేతికవర్గాన్ని ఇతోధికంగా ప్రోత్సహిస్తున్న నిర్వాహక సంస్థ వంశీమిత్ర నాట్యమండలిని కళాసేవలను కొనియాడారు.

ఈఎస్ఐ సొసైటీ ఏర్పాటును నిలిపివేయాలి

నాచారం, జనవరి 28 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఈఎస్ఐ హాస్పిటల్‌ను కేంద్ర ప్రభుత్వం ఈఎస్ఐ సొసైటీగా ఏర్పాటు చేయాలని కుట్ర చేస్తుందని వైద్యులు, సిబ్బంది మంగళవారం హాస్పిటల్‌లో నిరసన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఈఎస్ఐ జేఏసీ నాయకులు, సిబ్బంది పెద్ద ఎత్తున్న కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడారు. కేంద్రం ఈఎస్ఐ సొసైటీ ఏర్పాటును వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదీనంలో ఉన్న ఈఎస్ఐని నిర్వీర్యం చేసే కృట్రను వెంటనే నిలిపివేయాలన్నారు. ఇప్పటికే కేంద్రం అనేక ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఉద్యోగులకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. ఉద్యోగస్థుల వ్యతిరేక వైఖరిని విడనాడాలన్నారు. ఈ విషయంలో సీఎ రేవంత్‌రెడ్డి కేంద్రం చేస్తున్న కృట్రలను అడ్డుకోవాలని కోరారు.కార్యక్రమంలో మొహలూడ, శీనయ్య, డా. వెంకటేష్ బాబు, విక్టోరియా, ధన్ రామ్, కృష్ణ, డా. విజయ్‌కుమార్ గాలి, డా. అరుణ బాబు, డా. సుదర్శన్, డా. రాజన్న, డా. భానుతో పాటు పలువురు పాల్గొన్నారు.

తీర్మానాలు అనుసరించి అభివృద్ధి పనులు చేశాం

దుండిగల్, జనవరి 28 ప్రభాతవార్త: ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేదిలేదని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ స్పష్టం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ మంగళవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తీర్మానాలు లేకుండా పనులు చేశారని 3వ వార్డు కౌన్సిలర్ అవగాహన రాహిత్యంతో అసత్య ఆరోపణలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు పంచాయతీ ఆదాయం రూ.28లక్షలు మాత్రమే అన్నారు.తాను ప్రత్యేక చొరవ తీసుకొని పంచాయతీ ఆదాయాన్ని ఐదేళ్ల లో రూ.1కోటి50లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఐదేళ్ల కాలంలో రూ. 8 కోట్లకు పైగా నిధులతో

మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ కావలి గణేష్

అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని, నాడు అసంపూర్తిగా ఉన్న రెండు భవనాలను పూర్తి చేయలేని దద్దమ్మలు తనపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. సదరు కౌన్సిలర్ స్వలాభంకోసం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల చుట్టూ ప్రదక్షిణలు చేశాడేగాని, ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వ స్థలాలను సైతం అక్రమంగా కాజేశారని ఆరోపించారు. మరోసారి తప్పుడు ఆరోపణలు చేస్తే తీవ్రంగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించారు. కాంట్రాక్టర్ రాజునాయక్ మాట్లాడుతూ పంచాయతీ తీర్మానాలతో తాను భవన నిర్మాణాలు చేపట్టనన్నారు. తనకు ఇంకా రూ.10 లక్షల నిధులు చెల్లించాల్సి ఉందని తెలిపారు. ఈ విషయం పురపాలిక పాలకవర్గం, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిధులు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ పాలకవర్గం తీర్మానాలు అనుసరించి పనులు చేసినట్లు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న పాశం యాదగిరి

గద్దర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

సంజయ్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

సైఫాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: తమ పార్టీ కార్యకర్తలను చంపించిన ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఏలా ఇస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ గద్దర్ గళం అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడాల్సిన మాటలు కాదని, గద్దర్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతోపాటు అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, విలువైన జీవితాన్ని ప్రజల కోసం ధారపోశారని, అలాంటి మహాకళాకారుడి పై అభాండాలు వేయడం సంజయ్‌కు తగదన్నారు. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ వ్యవస్థాపకులు కొల్లూరి సత్తెయ్య, ప్రధాన కార్యదర్శి పసునూరి రవీందర్, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, కరుణాకర్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ గోప్ప కళాకారుడిపై సంజయ్ విలువలులేకుండా మాట్లాడటం సిగ్గు చేటని, తక్షణమే ఆయన చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గద్దర్ శరీరంలో ఆరు బుల్లెట్లు దిగినప్పటికి మొదటి నుంచి తెలంగాణ కోసం జీవించారని, ఆయనకు పద్మ అవార్డు ఇచ్చినా ఇవ్వకపోయిన ఓరిగేది ఏమిలేదని ప్రజల గుండెల్లో గోప్ప స్థానం ఉందని వారు స్పష్టం చేశారు. గద్దర్ పేరును సిఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి సూచించినందుకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

గద్దర్‌పై కేంద్ర మంత్రి దిగజారుడు వ్యాఖ్యలు

-బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

చిక్కడపల్లి, జనవరి 28 ప్రభాతవార్త: ప్రజా సాంస్కృతిక యుద్ధనౌక గద్దర్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌చేసిన దిగజారుడు వ్యాఖ్యలను బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి లోని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగబద్ధ కేంద్రమంత్రిగా విధులు నిర్వహిస్తున్న బండి సంజయ్ గద్దర్ పై చేసిన దిగజారుడు రాజకీయ వాఖ్యలు చేసారని ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజా యుద్ధ నౌక గద్దర్ అజాతశత్రువు అని ఆయన అన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలకు తెలంగాణ ప్రజలు సరైన సమాధానం చెపుతారని దండి వెంకట్ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాను నిలిపివేత

బేగంబజార్,జనవరి 28 ప్రభాతవార్త: తాళ్లగడ్డ విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా మంగళ వారం ఉదయం 10గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1గంటల 30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బేగంబజార్ సిబిడి ఎ.డి.ఇ వెంకటేశ్వర్లు తెలిపారు. అప్జల్‌సాగర్, అంబేద్కర్‌నగర్ కాలనీ, అమాలపూర్, అన్నపూర్ణ టెంపుల్,అన్నపూర్ణ టెంపుల్ 2,ఆర్యసమాజ్ అశోకవిహార్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. గండిహన్‌మాన్ 11కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 3గంటలనుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిసివేసే ప్రాంతాలు మాలాహిమీట్, మహబూబ్‌కాలనీ,నటరాజ్‌నగర్,ఐస్‌క్రీమ్‌ప్యాక్టరీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT
AT: L.B NAGAR
E.P NO: 66 OF 2024

BETWEEN:
B. Sirisha and another, ...DECREE HOLDERS
AND
P. Sandhya and another, ...JUDGMENT DEBTORS

To,
1. Smt P. Sandhya, W/o: M. Suresh Kumar, Aged about: 41 years, Occ: Employee R/o: Plot No. 285, Secretariat Colony, Puppalaguda Village, Rajendra nagar Mandal, Ranga Reddy District, Telangana-500089
2. Sri M. Suresh Kumar, S/o: M. Seetaramulu, Aged about: 43 years, Occ: Business, R/o: Plot No. 285, Secretariat Colony, Puppalaguda Village, Rajendranagar Mandal, Ranga Reddy District, Telangana-500089 ...JUDGMENT DEBTORS

The Decree Holders herein has filed the present Execution Petition for execution of the order dated 20 November 2023 passed in O.S NO. 222 of 2023 against the Judgment Debtors herein against the schedule property covered in the suit. The said matter is posted on **28 February 2025** for the appearance of the above-mentioned parties. If any persons concerned with the above-named Judgment Debtors are hereby directed to appear before the Hon'ble Court on the above-said date at 10:30 AM; either in person or through counsel, failing which the matter will be decided as per law.

SUIT SCHEDULE PROPERTY
All that the House bearing No. 4-91-15, in Survey No. 4, admeasuring 230 Square Yards or equivalent to 192.28 Square Meters, Built-up area of 1,700 Square Feet, situated at Pokalwada Village, Rajendra nagar Mandal, Ranga Reddy District, Telangana, and bounded by as under: North: Road, South: Neighbouring House, East: Park, West: Neighbouring House

//BY ORDER OF THE HONOURABLE COURT//
Sd/- Thoom Srideep Rao, Advocate
Flat No.101, Shanti Sadan Enclave, NBT Nagar, Inside Temple Kaman, Road No.12, Banjara Hills, Hyderabad, Telangana-500034. **Ph: 9177664185**

IN THE COURT OF THE HON'BLE V ADDL JUNIOR CIVIL JUDGE CUM V METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DISTRICT : AT : L.B NAGAR
O.S. NO. 496 OF 2024

Between:
Kadamanchi Venkatamma W/o Late. Venkatesh & another ...Plaintiffs
And
1. The Tahsildar cum Mandal Revenue Officer, Ghatkesar
2. All Concerned ...Defendants

NOTICE
To, whomsoever it may concern. The general public are hereby informed that the above named Plaintiffs filed the above suit for declaration of legal heirs of Late. Kadamanchi Venkatesh who expired on 23.10.2017. and the same is posted to **17.02.2025** for appearance of objections, if any by anyone in the above case and therefore make it convenient to appear before the above Hon'ble Court at **10.30 am on 17.02.2025** either in person or through an advocate duly instructed by you, incase of failure to appear on the said date, the matter will be decided on merits in your absence.

(By ORDER OF THE COURT)
Sd/- G. ABDUL KHADER
High Court Advocate
Office: H.No. 12-13-134, Street No.3, Tarnaka Hyderabad. Dist, Telangana-500017.
Cont. 9392959539

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-1 AT HYDERABAD
O.A.No. 443 of 2024

BETWEEN:
Bank of Baroda, ROSAR Branch, Basheerbagh Hyderabad Rep. by its Chief Manager ...APPLICANT
AND
Mr. Kolli Venku Reddy & another ...DEFENDANTS

To
1. Mr. Kolli Venku Reddy S/o. Late. K. Subba Reddy, Male, aged 65 years, Flat.No.P-4, 4th floor, Sravani Residency, Plot No. 54, 55, 66 & 67, Bachupally Village and Mandal, Medchal-Malkajgiri District-500 090
2. Mrs. Kolli Padmaja W/o. Mr. Kolli Venku Reddy, Female, aged 59 years, Flat.No.P-4, 4th floor, Sravani Residency, Plot No. 54, 55, 66 & 67, Bachupally Village and Mandal, Medchal-Malkajgiri District-500 090

Please take notice that the above O.A. is filed for recovery of money of **Rs.24,19,807.80** against you and the same is posted to **27.02.2025 at 10.30 a.m.** for your appearance. You may appear either in person or through an advocate before the said court on the said date, failing which, the matter will be decided ex-parte.

(By order of the Hon'ble DRT)
Sd/- SRINIVAS CHITTURU
ADVOCATE
3-4-533, BARKATPURA HYDERABAD-500 027.
COUNSEL FOR APPLICANT

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT :: AT L.B. NAGAR
A.S. No. 76 of 2017

Between:
M. Narsimha & others ...Appellants
AND
G. Muralidar Rao & others ...Respondents

To,
1. K. Prasad S/o Takesham, R/o H.No 1-3-183/40/101/1, Bharani Avenue, SBI Colony, Gandhi Nagar, Hyderabad Telangana 500080
2. Smt. Basarat Fathima W/o Bashir Ahmed, R/o H.No 17-2-167, Talabkatta, Yakatpura, Hyderabad Telangana

Please take notice that the above appeal filed by the Appellants against you, aggrieved by the Judgement and Decree passed in O.S.No 372/2014 dt 23-01-2017 by II Additional Junior civil Judge Ranga Reddy District At L.B.nagar and the matter is posted for your **appearance on 30-01-2025 at 10-30 A.M. before the above Hon'ble III Addl District Judge Ranga Reddy District at L.B. Nagar.** Therefore You are directed to appear on the said date and time either in person or through authorized Advocate, else the matter will be decided as per the material available on recode.

(BY ORDER OF THE COURT)
D. MOHAN REDDY
Advocate
H.No.17-1-391/S/260, Singareni Colony, Saidabad, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-V ADDITIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL- MALKAJGIRI DISTRICT, UPPAL, AT :: L.B. NAGAR
O.S. No. 71 OF 2025

BETWEEN:
P.V. VIGNATHA W/o G. Krishna, ...Plaintiff
AND
1. Gandham Manohar and others
All concerned. Defendants

To,
1. Gandham Manohar, S/o Late Gandham Laxmaiah, Aged about 83 year Occ: Retired for Government service, R/o H.No.37-93/85, Madhura Nagar Colony, OPP: Sun Flower Hospital Lane, Neremet Malkajgiri Medchal-Malkajgiri District.
2. The Tahsildar, Uppal Mandal, Medchal-Malkajgiri District.
3. All Concerned

The above named Plaintiff filed the above suit for the relief of declaration, declaring that Plaintiff is the legal heirs of **Late Paka Krishna Kumari** W/o Late Venkateswar Rao died on 24-05-2005 in respect of Flat bearing 302 in the third floor, Block No III with plinth area of 500 sft including common areas of the residential complex Prajay Nivas II along with undivided share of land admeasuring 8.25 Sq Yards or Equivalent to 6.69 Sq.Meters out of 3 Acres which forms part of Sy.No.121, 122, 123 & 4 124 situated at Kothapet Village, Uppal Mandal, Mohan Nagar, L.B. Nagar Municipality (Ranga Reddy District) presently Medchal Malkajgiri District)

BOUNDARIES FOR ENTIRE LAND: East: Road and Neighbours Land, West: Survey No.117, North: Survey Nos. 124 & 114, South: Survey No.123
BOUNDARIES FOR FLAT: East: Corridor & open to Sky, West: open to Sky, North: Flat No.303/111, South: Flat No 301/111 If any body has got any objection of claim may appear before the Hon'ble Court on **17-03-2025 at 10-30 AM** either by a person or through pleader or else the matter will be decided according to law.

//BY ORDER OF THE COURT//
Sd/- M/s. A. Rajender Kumar & P. Sridhar, Advocates
Flat No.409, H.No.3-6-638 & 639, Ghoranda Maithri Apartments, Street No

మంత్రనగరి నాటకంలో ఒక దృశ్యం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో మంత్రనగరి

తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు రమణాచారి

రవీంద్రభారతి, జనవరి 28 ప్రభాతవార్త : నేటి అత్యాధునిక సాంకేతిక లోకంలో ఉరుకులు పరుగులు తీయిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాయలోపడి మానవాళంతా తాము మనుషులమన్న విషయాన్నే మర్చిపోయి యంత్రాల్లా బతుకుతున్న దుస్థితికి చేరుకుంటున్నారని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. మానవులు ప్రేమలు, పలకరింపులు, ఆప్యాయతలు మరిచిపోయి మన సౌకర్యాల కోసం కనిపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మనల్ని శాసించేస్థితికి ఎదిగి ప్రపంచాన్నంతా ఆక్రమించి భావితరాలను బాసినసలుగా మలిచే ప్రమాదముందని ఆయన హెచ్చరించారు. ప్రముఖ రసరంజని సంస్థ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మంగళవారం రాత్రి చైతన్య కళాస్రవంతి విశాఖపట్నం వారి సమర్పణలో మాడభూషి దివాకరబాబు రచన, బాలాజీనాయక్ దర్శకత్వంలో రూపొందిన మంత్రనగరి నాటకం.... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తోపాటు హ్యూమన్ ఇంటెలిజెన్స్ కూడా సమపాళ్లల్లో ఉంటేనే ప్రపంచం యంత్రనగరంలా కాకుండా మంత్రనగరాల ప్రపంచంగా మారుతుందన్న ఇతివృత్తమే ఈ సందేశాత్మక నాటక సారాంశమని డా. కె.వి.రమణాచారి వివరించారు. మంత్రనగరి నాటకంలో ఆయాపాత్రల్లో బాలాజీనాయక్, అనీల్‌కుమార్, రామారావు, ఉమామహేష్, వాసు, వెంకట్రామ్‌నాయక్, రూపాశ్రీలు అద్భుతంగా నటించి విచ్చేసిన అశేషప్రేక్షకులను ఎంతగానో అలరించి ప్రశంసలందుకుంది.

హనుమాన్ దేవాలయంలో ఎంపి పూజలు

పూజలు నిర్వహిస్తున్న ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి

సైదాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయాన్ని మంగళవారం భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన ఎంపికి పాలకమండలి మాజీ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం అర్చకులు, పండితులు ఎంపికి వేద ఆశీర్వచనం అందించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాణాధికారి ఎన్.లావణ్య, డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాచర్లపల్లి శ్రీపాల్‌రెడ్డి, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలి : కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

ఎండి అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

సైదాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్‌లో త్రాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం వెంటనే నిధులు మంజూరుచేసి పనులు మొదలు పెట్టాలని కోరుతూ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి మంగళవారం హెచ్ఎండబ్లుఎస్ అండ్ ఎస్‌బి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. డ్రైనేజీలు క్లీన్ చేయడానికి డివిజన్‌కు ప్రత్యేకంగా మిని ఎయిర్‌టెక్ వాహనం మంజూరు చేయాలని ఎండిని కోరారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో కూడా అధికారులకు మిని ఎయిర్‌టెక్ వాహనం గురించి వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ వారు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇప్పటికైనా అధికారులు సహకరించాలని కార్పొరేటర్ కోరారు.

ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ డైరీ ఆవిష్కరణ

ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ మల్లు రవి

డైరీ ఆవిష్కరిస్తున్న మల్లురవి, శ్యామనోహర్, మేడి రమేష్ తదితరులు

హైదరాబాద్, జనవరి 28,ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈమేరకు మంగళవారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ మనోహర్, ప్రధాన కార్యదర్శి రమేష్ మేడిల ఆధ్వర్యంలో మింట్ కాంపౌండ్‌లోని అబేడ్కర్ స్ఫూర్తిభవన్ వద్ద పెద్దఎత్తున కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి గారు హాజరై డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యలను యూనియన్ నేతలు ఎంపి దృష్టికి తీసుకెళ్లగా సిఎం రేవంత్‌రెడ్డితో చర్చించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన సురేష్

సైదాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా లగచర్లలో అధికారులపై దాడి కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైలులో ఉన్న నిందితుడు బోగమోని సురేష్ మంగళవారం సాయంత్రం బెయిలుపై విడుదలయ్యాడు. లగచర్ల కేసులో సురేష్ ఎ2గా ఉన్నాడు. ఇదే కేసులో నిందితుడుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి న్యాయస్థానం బెయిలు మంజూరు చేసిన విషయం తెలిసిందే. సంగారెడ్డిలో రిమాండ్‌లో ఉన్న సురేష్‌ను కొద్ది రోజుల క్రితం చంచల్‌గూడకు తరలించారు. న్యాయస్థానం సురేష్‌కు బెయిలు మంజూరు చేయడంతో ఆయన మంగళవారం రాత్రి విడుదలయ్యారు. సురేష్ విడుదలవుతున్న విషయం తెలుసుకున్న గ్రామస్థులు పెద్ద సంఖ్యలో జైలు వద్దకు చేరుకున్నారు. జైలు నుంచి విడుదలైన అనంతరం సురేష్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో ధర్మపోరాటంలో విజయం సాధించానని అన్నారు.

మేకలమండి అభివృద్ధి కుంటుపడిందని కాంగ్రెస్ నేతల ఆందోళన

సికింద్రాబాద్, జనవరి 28 ప్రభాతవార్త బన్సీలాల్‌పేట్ డివిజన్ మేకలమండి వద్ద మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసానికి జిహెచ్ఎంసికి వ్యతిరేకంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని మేకల మండి నుండి గాంధీనగర్ వెళ్లే ప్రధాన రహదారిపై నిత్యం డ్రైనేజీ సమస్యతోపాటు, రహదారిపైనే పెద్ద ఎత్తున చెత్తాచెదారం వేయడం వల్ల కాలనీవాసులు, పాదాచారులకు ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. దుర్వాసన కారణంగా ఈ దారిలో నడవలేని పరిస్థితి నెలకొందని వివరించారు. చెత్తలోనే వీధి కుక్కలు చేరి మరింత ఇబ్బందికరంగా మార్చుతున్నాయని తెలిపారు. కాలనీ వాసులతో పాటు వివిధ పార్టీల నాయకులు జిహెచ్ఎంసి అధికారులకు వందల సంఖ్యలో ఫిర్యాదు చేసిన ఫలితం దక్కలేని అన్నారు. చివరికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ధర్నాలతో దిగివచ్చిన అధికార యంత్రాంగం, ఉదయం తలసాని శ్రీనివాస్ యాదవ్ అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడానికి వచ్చే సందర్భంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు చిరంజీవి, జి.ఎల్. రమేష్ ఆధ్వర్యంలో సొమ్మొకడిది సోకొకడిదని

ఆందోళన జరుపుతున్న కాంగ్రెస్ నేతలు

అని బ్యానర్లను పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. జిహెచ్ఎంసి అధికారులు జోనల్ కమిషనర్ ఎన్.రవి కిరణ్ సర్కిల్ 30 డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తొత్తుగా మారారని, ప్రోటోకాల్ పాటించడం లేదన్నారు. హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో, సనత్ నగర్ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ కోటా నీలిమ సహకారంతోనే ఈ అభివృద్ధి నోచుకుందని స్థానిక ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి షో చేయడంలో ముందు వరుసలో ఉంటారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నస్రీన్ బేగం, మధురవీరన్, కృష్ణ, అబ్దుల్ ఖలీమ్, మహేష్, సలీమ్, సాయి సందీప్, అనిత, శ్రవణ్, అగస్టిన్, శిల్ప, దీపిక, ఉమా, గజానంద్, శివలాల్, హరి, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఎసిపి

బేగంపేట జనవరి 28,ప్రభాతవార్త : డ్రైవర్లు రోడ్డుపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్‌నిబంధనలు పాటించాలని,నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు.మంగళవారం రాణిగంజ్ డిపోలో తెలంగాణా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సికింద్రాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నార్త్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు మాట్లాడుతూ డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు.రెడ్ సిగ్నల్ పడిన సమయంలో బస్సులను నిలపాలని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించరాదన్నారు. ఈ కార్యక్రమంలో యాక్సిడెంట్‌లు లేకుండా విధులు నిర్వర్తించిన డ్రైవర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజియన్ ఆర్ ఎం రాజశేఖర్, ఉద్భవ్ స్కూలు రసూల్ పురా ప్రిన్సిపాల్ హేమలత, కవిత, భీమిరెడ్డి, భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్లు బి.వెంకటేశ్వర్లు,మేడ్చల్ డిపో,యు.కృష్ణ,ఆర్ శ్రీనివాస్ హకీంపేట డిపోలను సత్కరించారు.

స్వేచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు

అధ్యక్షురాలు నిక్షిప్త రెడ్డి కురా

నాచారం, జనవరి 28 ప్రభాతవార్త : స్వేచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టబోతున్నామని అధ్యక్షురాలు నిక్షిప్త రెడ్డి కురా పేర్కొన్నారు.పేదలకు సేవచేయాలనే లక్ష్యంతో తాము ముందుకు వచ్చాయని వెల్లడించారు. ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్‌లోని జడ్‌పిహెచ్ఎస్ స్కూల్‌లో స్వేచ్ఛ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థినులకు సానిటరీ నాప్‌కిన్స్ అందించడంతో పాటు, వారికి ఆరోగ్యం, విద్య పై అవగాహణ కల్పించి బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని స్వేచ్ఛ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు నిక్షిప్త రెడ్డి కురా (వాషింగ్టన్, యూఎస్ఏ),బృందం ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆమె సోదరి కుటుంబం అయిన వేల్పుల వాణి సాయి కుమార్, వారి కుమార్తె వేల్పుల మహిరా సాధ్వి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిక్షిప్త రెడ్డి, రామ్ మనోజ్, యష్నా నీర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యుజిసి గైడ్‌లైన్స్ సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలి

హయత్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన యూజీసీ గైడ్‌లైన్స్ సర్కులర్‌ని వెంటనే రద్దుచేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి అన్నారు. ఏఐఎస్ఎఫ్ అబ్దుల్లాపూర్‌మెట్ కమిటీ ప్రధాన కార్యదర్శి చింత వెంకటేష్ ఆధ్వర్యంలో రావినారాయణరెడ్డి కాలనీలో మంగళవారం ఏర్పాటు చేసిన కౌన్సిల్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రాల్లోని యూనివర్సిటీలు స్వభావం, స్వయం ప్రతిపత్తిని కోల్పోతాయని, వీసీల నియామకాల్లో రాజకీయ ప్రాభల్యం, డబ్బు ప్రమేయం మాత్రమే కొనసాగే అవకాశం ఉంటుందన్నారు. విద్యావేత్తలను వైస్‌చాన్సిలర్లుగా ఎంపిక చేయాలంటే కేంద్ర గైడ్‌లైన్స్‌ను వెంటనే రద్దుచేయాలన్నారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో వట్టి కార్తీక్‌రెడ్డి, కాటి శ్రావణి, సంకి పార్వతి, అరవింద్, చందు, రాఘవ పాల్గొన్నారు.

సంగీతంతో ఆనందం ఆహ్లాదం

ఎల్.బి.నగర్, జనవరి 28 ప్రభాతవార్త: సంగీత కార్యక్రమంతో ఆహ్లాదంతో పాటు మనసు ఎంతో ఆనందంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ యువజన రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు.సంకీర్తన అకాడమీ ఆఫ్ మ్యూజిక్ ఏడవ వార్షికోత్సవం సంగీత గురువు ఎమ్.సత్యవతి, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్కే పురం డివిజన్ వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలుక ఉపేందర్‌రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శాస్త్రీయ సంగీత గీతాలు, అన్నమాచార్య కీర్తనలు, ఆధ్యాత్మిక గీతాలతో శ్రోతలను అల్లరింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు తమ రోజు వారి ఒత్తిడి నుండి ఆధ్యాత్మికత, ఉత్సాహం కలగలిపిన చక్కని వ్యాపకంగా సంగీత తరగతులు ఎంతోగానో ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేత అతిథులుగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ నరసింహారావు, సంగీత గురువు నూకల జగదీశ్వరి, నూకల సోమయాజులు, యాదవ్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మైసయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వరులు, డాక్టర్ ఎన్.మాధవరెడ్డి, తబలా వాద్యకారులు గంగాధర్, సంగీత వాద్యకారులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

మల్‌రెడ్డి రాంరెడ్డి

ఎల్.బి.నగర్, జనవరి 28 ప్రభాతవార్త: ఆటో కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపడతామని రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. బీఎన్‌రెడ్డి నగర్, ఎల్బీనగర్ నుండి ఐఎస్‌సదన్ వరకు ఆటో సేవలు అందిస్తూ జీవనం సాగిస్తున్న సుమారు 300 మంది ఆటో డ్రైవర్లు సోమవారం ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ని చైతన్యపురి లోని కాంగ్రెస్ కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేశారు. సమస్యలను పరిష్కరించాలని ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ట్రాఫిక్ పరిమితుల కారణంగా ఎస్ఎన్ రెడ్డి గార్డెన్, గ్రీన్‌పార్క్‌కాలనీ వరకు మాత్రమే సేవలు అందించాల్సి రావడంతో ప్రయాణికుల సంఖ్య తగ్గి, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నమని ఆటో డ్రైవర్లు తమ సమస్యను మల్‌రెడ్డి రాంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన మల్‌రెడ్డి రాంరెడ్డి తక్షణమే పోలీసు అధికారులతో చర్చించి, డ్రైవర్ల అవసరాలను వివరించి, సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపారు. అతని కృషితో, డ్రైవర్లు మళ్లీ ఐఎస్ సదన్ వరకు సేవలు అందించడానికి అనుమతి పొందారు. తమ సమస్యను 24 గంటల్లోనే పరిష్కరించిన మల్‌రెడ్డి రాంరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడం పట్ల ఆటో డ్రైవర్లు హర్షం వ్యక్తం చేశారు. ఆయన సహాయసహకారాల వల్ల తమ కుటుంబాలు మళ్లీ ఆర్థిక పరిస్థితులు మారాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు సంతోష్ యాదవ్, శ్రీకాంత్, కాటం, చాన్ పాషా, అజీమ్, మహేందర్, నర్సింహా, లింగం పాల్గొన్నారు.

క్రికెట్‌పై అవగాహన కార్యక్రమం

హయత్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త: హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ క్రికెట్ ఆటగాడు(అమెరికా)ఫజల్‌ఆలం మంగళవారం ఆటనైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహక కల్పించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మంచి ఆటగాడిగా ఎదగాలంటే మంచి జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలుప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఫిబ్రవరి 9 నుంచి 23 వరకు శ్రీలంకలో జరుగనున్న క్రికెట్ టోర్నీలో ఆయన పాల్గొననున్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.సురేష్‌బాబు, ఫిజికల్ డైరెక్టర్ డా.అనిత, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలి

ఎల్.బి.నగర్, జనవరి 28 ప్రభాతవార్త: డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయించాలని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేందర్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కార్పొరేటర్ చింతల మంగళవారం కలిసి స్థానిక సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని కమిషనర్ ని కోరినట్లు తెలిపారు. నాగోల్ చెరువు సుందరికరణకు నిధులు విడుదల చేయాలని, పలు కాలనీలలో సీసీ రోడ్ల పనులు పెండింగ్‌లో ఉన్నయని వాటినీ తొందరగా పూర్తి చేయాలని అన్నారు. సాహనుకూలంగా స్పందించిన కమిషనర్ డివిజన్ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ అధ్యక్షులు పంగా శ్రీకాంత్, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగను కలిసిన బొజ్జ యాదగిరి

నాచారం, జనవరి 28 ప్రభాతవార్త : ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను నగరంలోని ఆయన నివాసంలో దళిత జనసమితి అదినేత రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,ఉప్పల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే బొజ్జ యాదగిరి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం మంద కృష్ణ కు పద్మశ్రీ అవార్డును అందించిన సందర్భంగా బొజ్జ యాదగిరి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వచ్చే నెల ఫిబ్రవరి 7న వెయ్యి గొంతుల లక్ష డప్పుల ప్రదర్శనను మాదిగలం అందరం కూడా కలిసికట్టుగా ఉండి ప్రదర్శనను విజయవంతం చేస్తామన్నారు.

షెడ్యూల్డ్‌కులాల సమగ్రాభివద్ధి వర్గీకరణతోనే సాధ్యం

వర్గీకరణ సంఘీభావ కమిటీ

చిక్కడపల్లి, జనవరి 28 ప్రభాతవార్త: షెడ్యూల్డ్ కులాల్లో ఉన్న ఏ కులానికి అన్యాయం జరగకుండా వారివారి జనాభా నిష్పత్తి ప్రకారం పంపిణీ జరగాలని సదస్సు డిమాండ్ చేసింది. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో వర్గీకరణ సంఘీభావ కమిటీ కన్వీనర్ కన్వీనర్,విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి అప్పికట్ల భరత్‌భూషణ్ అధ్యక్షతన ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణ సంఘీభావ సదస్సు జరిగింది. ప్రైవేట్‌రంగంలో రిజర్వేషన్ కనిపించాలని, విశ్వవిద్యాలయాల్లో ఉన్న ఖాళీలను ఎబిసిడి వర్గీకరణ ప్రకారం భర్తీ చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్‌లను ప్రభుత్వ అధికారులు తనిఖీలను నిర్వహించి విద్యార్థుల ఆరోగ్య, చదువులపై శద్ధ పెట్టాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరుపై దళితుల నుంచి తీసుకున్న అసైన్డ్ భూములను తిరిగి ఇవ్వాలని కమిటీ డిమాండ్ చేసింది. ఇందిరమ్మ భరోసా పథకంలో రాష్ట్ర ప్రభుత్వం ఇసునతన్న రూ.12వేల భూమిలేని నిరుపేదలు షెడ్యూల్డ్ కులాలకు అందించాలని డిమాండ్ చేసింది. మాదిగ, మాదిగ ఉపకులాలకు పొందిన ఉద్యోగాలు అంచనావేసుకుని తిరిగి వర్గీకరణ సాధన కోసం ఏ పోరాటానికైనా సిద్ధమని సదస్సు స్పష్టం చేసింది. తెలంగాణ

వర్గీకరణ సంఘీభావ కమిటీ కన్వీనర్ భరత్‌భూషణ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల పోరాటాన్ని దగ్గర చూసిన వ్యక్తిగా షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్లను ఏ.బి.సి.డి.లుగా అన్ని రాష్ట్రాల కంటే ముందు ఆర్డినెన్స్ తెచ్చి వర్గీకరణ చేస్తాను అసెంబ్లీ సాక్షి గా ప్రకటించడంతో మాదిగలు, 57 ఉప కులాలు స్వాగతిస్తూ సంతోషించారని, దానికి తగినట్లుగా సబ్ కమిటీలను ఏర్పాటుచేసి ఏకసభ్య కమీషన్ నియమించటాన్ని సంఘీభావ సదసు స్వాగతించింది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వర్గీకరణ చేయాలని డిమాండ్ చేసింది. ఇది కేవలం మా మాదిగ సమస్య కాదు, ఇది పూర్తిగా సామాజిక సమస్య, దీన్ని పరిష్కరించే బాధ్యత మేధావులు రాజకీయ నాయకులు తీసుకొని సమస్య పరిష్కరించాలన్నారు. మాదిగ మేధావుల ఫోరం సలహాబోర్డు సభ్యులు పల్లెల వీరస్వామి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఆరేపల్లి రాజేందర్, ప్రొఫెసర్ నతానియేలు, బోర్డు సభ్యులు డాక్టర్ చీమా శ్రీనివాస్, జూపాక సుభద్ర, కృపాకర్ మాదిగ, గండి కృష్ణ, ఆరేపల్లి రాజేందర్, ప్రొఫెసర్ పి.ముత్తయనయ, వశపాక నరసింగ్, డి.యాదగిరి, చందర్ పాల్గొన్నారు.

తహసీల్దార్ ప్రభుదాస్‌కు మెమొరండం సమర్పిస్తున్న పిఆర్టీయుటిఎస్ సభ్యులు

సియుఎస్ విధానాన్ని రద్దుచేయాలి..

నిజాంపేట్, జనవరి 28, ప్రభాతవార్త : పిఆర్టీయుటిఎస్ (పిఆర్‌టీయూటీఎస్) రాష్ట్ర సంఘ పిలుపుమేరకు నేడు పిఆర్టీయుటిఎస్ బాచుపల్లి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పర్మగళ్ళ నర్సిములు మాలి ప్రమోద్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం యూపీఎస్ (యూనిఫైడ్ పెన్షన్స్ స్కీం) 01.04.2025 నుండి అమలు చేయుచున్న సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వం సీయూఎస్ నుండి యూపీఎస్‌కి కాకుండా ప్రజా ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీయూఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించే విధంగా ప్రభుత్వానికి తెలియజేయాలని బాచుపల్లి మండలం డిప్యూటీ తాసిల్దార్ (డీటీ) ప్రభుదాస్‌కు మధ్యాహ్న భోజన విరామ సమయంలో మెమొరండం సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పోకల శేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నయ్య, ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రేడ్ యూనియన్‌తోనే కార్మికుల డిమాండ్ల పరిష్కారం

చింతల నాగరాజును గజమాలతో సన్మానించిన కార్మికులు

జీడిమెట్ల, జనవరి 28, ప్రభాతవార్త : ధర్మో కేబుల్ పరిశ్రమలో పదివేలకు నూతన వేతన ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా మంగళవారం చింతల నాగరాజును కార్మికులు గజమాలతో సన్మానించారు. సోమవారం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ధర్మకేబుల్ కంపెనీలో నూతనంగా వేతన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. మూడు సంవత్సరాలకుగాను రూ. 10 వేలు, అలాగే ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని ఒప్పందం జరిగింది. కార్మికుల కుటుంబానికి సంవత్సరానికి 2 రెండు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ అలాగే దసరాకు ఒక నెల శాలరీ బోనస్ సంవత్సరానికి రెండు జతలు బూట్లు రెండు జతలు బట్టలు అలాగే షిఫ్ట్ అలవెన్స్ వీడియో పాయింట్ ఇస్తామని అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఈ అగ్రిమెంటు ధర్మో కేబుల్ యూనిట్‌లో అన్నిటికన్నా టాప్ అగ్రిమెంట్ అ